TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 191 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.05.02.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

# మున్సిపోల్స్ తర్వాత రైతుభరోసా

## -- కేసీఆర్ ఎవరికి జాతిపిత..? ఎలా జాతిపిత.?

## -- కడుపులో విషం పెట్టుకొని నల్లగొండకు నిర్లక్ష్యం

## -- బీఆర్ఎస్, బీజేపీకి డిపాజిట్లు దక్కవ్ : మిర్యాలగూడ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి




నల్లగొండ :అమృత్ తెలంగాణ: ”తెలంగాణ ఉద్యమంలో వేలాది మంది ప్రాణాలర్పించడంతో చలించిపోయి సోనియా గాంధీ రాష్ట్రం ఏర్పాటు చేస్తే కేసీఆర్ ఎలా జాతిపిత అయ్యారు? ఎవరికి జాతిపిత?.. పెళ్లాం మొగుడు జోలి విన్న సన్యాసి జాతిపితనా?.. బీఆర్ఎస్ పాలనలో కడుపులో విషం పెట్టుకొని నల్లగొండ జిల్లాకు అన్యాయం చేశారు.. వరి వేస్తే ఉరే అన్నారు.. కాంగ్రెస్ పాలనలో మద్దతు ధరతోపాటు బోనస్ ఇస్తున్నాం.. మున్సిపల్ ఎన్నికల అవ్వగానే రైతు భరోసా నిధులు ఖాతాల్లో వేస్తాం.. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేసిన మహిళలంతా కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే బీఆర్ఎస్, బీజేపీకి డిపాజిట్లు కూడా దక్కవు” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో బుధవారం 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ప్రజాపాలన ప్రజావిజయోత్సవ సభ, మున్సిపల్ ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించారు.

భార్యాభర్తలు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ శాఖల మధ్య జరిగే సంభాషణలను వినేందుకు ఫోన్ ట్యాపింగ్ వంటి సిగ్గుమాలిన పనులు చేసి ప్రభుత్వానికి అడ్డంగా దొరికిన కేసీఆర్ ఎలా జాతిపిత అయ్యావు? అని ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీస్ శాఖ నోటీసులు ఇస్తే తెలంగాణ జాతికి నోటీసు ఇచ్చినట్టు అవుతుందా? కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు మొఖాలకు పోలీసులు ముసుగు తొడిగి విచారణకు తీసుకొచ్చేది ఉండే.. అని అన్నారు. కేసీఆర్ జాతిపిత అయితే.. ఆయన అక్రమంగా సంపాదించిన ఎర్రబెల్లి ఫామ్‌హౌస్ తెలంగాణ జాతికి అంకితం చేస్తారా? అని ప్రశ్నించారు. కేటీఆర్, హరీశ్‌రావులా ఫామ్‌హౌస్‌లోకి తెలంగాణ ప్రజలను రానిస్తారా అని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ జాతిపిత అవుతారు.. రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ తెలంగాణ తల్లి అవుతుంది అని చెప్పారు.

మున్సిపల్ ఎన్నికల్లో నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మొదటి ప్రచార సభ మిర్యాలగూడలో ఏర్పాటు చేశామని అన్నారు. 26 నెలలుగా తాము చేసిన అభివృద్ధిని చూసే ఓటు వేయాలని కోరారు. పేదలు, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు, మహిళలు, యువత కోసం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలపై ప్రజలు ఆలోచన చేయాలన్నారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, పదేండ్లు నిరీక్షించాల్సి వచ్చిందని చెప్పారు. ‘ఆనాడు వరి వేస్తే ఉరి అని కేసీఆర్ అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వం సన్న వడ్లు పండించిన రైతులకు రూ.500 బోనస్ ఇస్తోంది’ అని చెప్పారు.

ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభిస్తే.. కేసీఆర్ పాలనలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఒక్కరికీ ఇంటి నిర్మాణం చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసినప్పటికీ ఇంకా అదనంగా కావాలని రాష్ట్రవ్యాప్తంగా డిమాండ్ వస్తోందన్నారు. వచ్చే బడ్జెట్‌లో మరోసారి లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేసిన మహిళలు కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే.. బీఆర్ఎస్, బీజేపీకి డిపాజిట్లు కూడా రావు అని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది.. మొదటి సమరం మిర్యాలగూడ నుంచి ప్రారంభమైందని సీఎం చెప్పారు. సభకు వచ్చిన మహిళలు, ప్రజలను చూస్తుంటే మొత్తం మున్సిపల్ ఎన్నికల్లో ఎదురు లేదన్న విశ్వాసం కనిపిస్తోందన్నారు. మిర్యాలగూడ రైస్ బోల్ ఆఫ్ తెలంగాణగా మారిందన్నారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే మరోసారి రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో వేస్తామని ప్రకటించారు.

నక్కజిత్తులకు బుద్ధి చెప్పాలి..

”జానారెడ్డి వెంట తిరిగి వెన్నుపోటు పొడిచిన వ్యక్తి భాస్కరరావు.. ఎన్నికల్లో నామినేషన్ వేస్తే కాంగ్రెస్ నేతలను బెదిరిస్తావా?.. ఇలాంటి నక్కచిత్తుల వారు చాలా మంది వస్తారు. పేద ప్రజలకు అండగా ఉన్నాం.. ఎవరికీ భయపడాల్సిన పని లేదు” అని సీఎం అన్నారు. భాస్కర్‌రావు వస్తే తగిన బుద్ధి చెప్పండని సూచించారు. మహిళలకు రూ.27 వేల కోట్ల జీరో వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీ అభ్యర్థులు గెలవాలని, కోదాడలో 3 వార్డులు ఏకగ్రీవం అవ్వడం శుభపరిణామం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేసే ముందు కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకోండని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 18 పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్‌ని గెలిపించాలని కోరారు.

మిర్యాలగూడ 48 వార్డులను గెలిపిస్తారనే నమ్మకం ఉందన్నారు. రానున్న 8 ఏండ్లు మనమే ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. మిర్యాలగూడ సభతో అత్యధిక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని నమ్మకం వచ్చిందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బి. లక్ష్మారెడ్డి ,బాలు నాయక్, వేముల వీరేశం, పద్మావతి రెడ్డి, వంశీకృష్ణ, కుందూరు జైవీర్ రెడ్డి, మందుల సామేల్, పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్లు కావలెను

TGTEL/25/A1907 అమృత్ తెలంగాణ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న

TGTEL/25/A1907 అమృత్ తెలంగాణ తెలుగు దిన పత్రిక

మీకు సరైన వేదిక... అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది.

ఇంకెందుకు ఆలస్యం

9849973404, 6304156955

వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

# 14 వార్డులు ఏకగ్రీవం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: మున్సిపల్ ఎన్నికల్లో 14 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాల్టీల్లోని 2,996 వార్డులకు సంబంధించి నామినేషన్ల తుది వివరాలను ఎన్నికల సంఘం అధికారులు బుధవారం వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా 12 వార్డులను కైవసం చేసుకోగా, రెండు వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్లో ఒకటి, కోదాడలో మూడు వార్డులు, వికారాబాద్ మున్సిపాల్టీలో రెండు వార్డుల్లో ఏకగ్రీవ ఫలితాలొచ్చాయి. మహబూబ్ నగర్, రామగుండం కార్పొరేషన్లలో ఒకటి చొప్పున, యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు ఏకగ్రీవమయ్యాయి.

1).ఆలంపూర్, 10వవార్డు, పి. విక్రమ్ బీఆర్ఎస్

2).చౌటుప్పల్ ,17వవార్డు, చింతల ఉమామహేశ్వరి (కాంగ్రెస్)

3).ఎదులాపురం, 15వ వార్డు , తమ్మినేని మంగతాయి (కాంగ్రెస్)

4).హాలియా, 10వార్డు చంద్రకళ పిల్లి (కాంగ్రెస్)

5).హుజూర్ నగర్, 3వ వార్డు (బీసీ మహిళ)

ఎస్. నాగలక్ష్మి (కాంగ్రెస్) ఏకగ్రీవం

6).కోదాడ, 11వ వార్డు దేవరపల్లి మల్లేశ్వరి (కాంగ్రెస్)

7).కోదాడ, 21వార్డు, కట్టెబోయిన జ్యోతి (కాంగ్రెస్)

8).కోదాడ, 31 వార్డు, యెర్నేని కుసుమ కుమారి (కాంగ్రెస్)

9).మహబూబ్ నగర్ కార్పొరేషన్, 58వ వార్డు, బి. రమాదేవి(కాంగ్రెస్)

10) మెదక్, 32వవార్డు, జి. మానస (కాంగ్రెస్)

11).రామగుండం కార్పొరేషన్, ఒకటోవార్డు, మడిపెల్లి విజయ (కాంగ్రెస్)

12).వికారాబాద్, ఒకటోవార్డు, అనంత్ రెడ్డి పటోల్ల (కాంగ్రెస్)

13).వికారాబాద్, 15వవార్డు, పి. విజయలక్ష్మి (బీఆర్ఎస్)

14).యాదగిరిగుట్ట, పదోవార్డు గుండ్లపల్లి వాణి (కాంగ్రెస్)

# మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే



నర్సాపూర్ : అమృత్ తెలంగాణ:మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. బుధవారం మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కళ్యాణమండపంలో స్థానిక ఎమ్మెల్యే సునీత రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ ఎన్నికలపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందంటే బీఆర్ఎస్ ప్రభుత్వంలోనేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 700 రోజులు గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. నర్సాపూర్ మున్సిపాలిటీకి ఒక్క పైసా కూడా ఇవ్వలేదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా డబ్బులు పెట్టి గెలవాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బడ్జెట్‌లో ఆంధ్రాకు మూటలు ఇచ్చి తెలంగాణకు మొండి చేయి ఇచ్చిందని విమర్శించారు.ఏమీ చేయని బీజేపీ నాయకులకు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు.

# ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారినట్టు ఆధారాల్లేవు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్‌లో చేరినట్టు ఎలాంటి ఆధారాలు లేవని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తేల్చారు. సంజయ్ కుమార్‌పై అనర్హత వేటు వేయాలంటూ మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను స్పీకర్ కొట్టివేశారు. పార్టీ ఫిరాయింపుల కేసులో ఎమ్మెల్యేకు క్లీన్‌చిట్ ఇచ్చారు. బుధవారం అసెంబ్లీ స్పీకర్ చాంబర్‌లో అనర్హత పిటిషన్‌పై స్పీకర్ విచారణ జరిపారు. ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారినట్టు తగిన ఆధారాలు లేవంటూ అనర్హత పిటిషన్‌ను కొట్టివేశారు. ఫిరాయింపుల కేసులో ఇప్పటి వరకు ఎనిమిది మందికి స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, కృష్ణమోహన్‌రెడ్డి, టి. ప్రకాష్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కాలె యాదయ్య, తాజాగా సంజయ్ కుమార్‌లకు ఊరట లభించింది. ఇంకా కడియం శ్రీహరి, దానం నాగేందర్ అనర్హతపై విచారణ పెండింగ్‌లోనే ఉంది.

బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే : సంజయ్ కుమార్

‘నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే. ఆ పార్టీ నుంచే గెలిచా. నా జీతం నుంచి ప్రతి నెలా రూ. 5000 బీఆర్ఎస్ పార్టీకి ఇస్తున్నా. అసెంబ్లీలో బీఆర్ఎస్ బిల్లులు ప్రవేశపెట్టి, విప్ జారీ చేస్తే నేను మద్దతు ఇస్తా. నేనెప్పుడూ బీఆర్ఎస్‌ను, అధిష్టానాన్ని విమర్శించలేదు. స్థానిక నాయకత్వం నాకు దూరంగా ఉంది. నాది అభివృద్ధి కోసమే ఆరాటం. నాతో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఇబ్బంది కలగకుండా ఇండిపెండెంట్ అభ్యర్థుల కోసం ప్రచారం చేస్తా.

జగిత్యాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్న. కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా, జగిత్యాల అభివృద్ధికి మద్దతుగా ఉన్న అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించండి. జగిత్యాల పట్టణాన్ని ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేస్తా అన్నారు.

# స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ వరుసగా కొట్టివేస్తున్న తీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కి కండువా కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్న ఫొటోలు, వీడియోలు కండ్లముందు కనిపిస్తున్నా ఆధారాలు లేవంటూ అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితమని తెలిపారు. అటు సుప్రీంకోర్టు తీర్పును, ఇటు ప్రజాతీర్పును కాలరాసి గోడదూకిన ఎమ్మెల్యేలపై రాజ్యాంగబద్ధంగా చర్య తీసుకోకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నడుచుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు. ఓవైపు జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికల వేళ అసలు కాంగ్రెస్ నేత జీవన్‌రెడ్డి దుమ్మెత్తిపోస్తున్న తరుణంలోనే ఫిరాయింపు ఎమ్మెల్యేకు క్లీన్‌చిట్ ఇవ్వడం స్పీకర్ పదవికున్న గౌరవాన్ని దెబ్బతీయడమేనని తెలిపారు.

పంచాయతీ ఎన్నికల్లో తగిలిన ఘోరమైన ఎదురుదెబ్బతో కోలుకోని కాంగ్రెస్ ఉప ఎన్నికలంటే భయపడుతున్నట్టు అర్థమైపోయిందని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లోనూ సీఎం రేవంత్‌రెడ్డి వైఫల్యాలు, మోసాలపై పట్టణ ప్రజల్లో పెద్దఎత్తున వెల్లువెత్తుతున్న ఆగ్రహాన్ని చూసి రాష్ట్ర ప్రభుత్వం వణికిపోతున్నట్టు తేలిపోయిందని తెలిపారు. పార్టీ ఫిరాయింపుల సూత్రధారి ఢిల్లీకి పంపే మూటలకు ఆశపడి మౌనం వహిస్తున్న రాహుల్ గాంధీకి ఇకనుంచి రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే నైతిక హక్కు లేదని పేర్కొన్నారు. పట్టపగలే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినా ఒక్కరిపై కూడా చర్య తీసుకోకుండా సీఎం రేవంత్‌రెడ్డి నడిపిస్తున్న ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అధికార్లతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్



సమావేశానికి హాజరైన జిల్లా అధికారులు

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 4 అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా లోని నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారిగా పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రగతిపై సమీక్షిస్తూ ఉండాలని తెలిపారు. నిర్మాణాలు మందగించిన ప్రాంతాల్లో లబ్ధిదారులతో మాట్లాడుతూ, నిర్మాణాలు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని తెలిపారు. నీటిపారుదల వివరాల గణాంక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నీటిపారుదల వివరాల సర్వేపై తహసిల్దార్ లు శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు అనంతరం పలు రెవెన్యూ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో, మౌలిక సదుపాయాల నిర్మాణాలకు ఇసుక కొరత తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తులు త్వరిత గతిన పూర్తి చేస్తూ ఉండాలని తెలిపారు. మండలాల వారిగా పెండింగ్ లో ఉన్న భూభారతి దరఖాస్తుల వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్ దరఖాస్తులతో పాటు ఇతర పౌర సేవల గుర్తింపు పత్రాలు వెంట వెంటనే జారీ చేస్తూ ఉండాలని తెలిపారు. పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, హౌసింగ్, రెవెన్యూ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం అందాలి

## సామాజిక న్యాయ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 4 అమృత్ తెలంగాణ సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, హక్కులు అందేలా సామాజిక న్యాయం చేరాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సామాజిక న్యాయ దినోత్సవం (సోషల్ జస్టిస్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి కలెక్టర్ సామాజిక న్యాయ ప్రతిజ్ఞ చేశారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడికి సమ న్యాయం అందే విధంగా వ్యవస్థ పనిచేయాలన్నారు. సామాజిక న్యాయం అనేది ప్రభుత్వ పరిరక్షణ మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడి మౌలిక హక్కు అని పేర్కొన్నారు. సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఉపన్యాసాలు ఇవ్వగా, పలు పోటీలు నిర్వహించారు. వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్,



జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అధికారులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వసతిగృహాల్లో సౌకర్యాల పర్యవేక్షణకు రూపొందించిన ప్రత్యేక మొబైల్ యాప్‌పై కలెక్టర్ అధికారులకు వివరించారు. తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు వసతిగృహాలను సందర్శించినప్పుడు అక్కడి సదుపాయాల వివరాలను ఫోటోలతో సహా యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ యాప్ ద్వారా వసతిగృహాల సమగ్ర సమాచారం సులభంగా సేకరించడంతో పాటు, సదుపాయాల మెరుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. ప్రస్తుతం ఈ యాప్‌ను జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామని, ఇది విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే అవకాశం ఉందన్నారు. యాప్ వినియోగంలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా లేదా సూచనలు ఉన్నా వెంటనే తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ అభ్యర్థులకు ఎన్నికల నియమావళి, వ్యయ నియంత్రణపై అవగాహన సదస్సు





సమావేశంలో మాట్లాడుతున్న హనుమంత్ నాయక్



వివిధ రాజకీయ పార్టీ నాయకులు మరియు ప్రజలు

అమృత్: తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళి, వ్యయ నియంత్రణపై అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల లి సాధారణ పరిశీలకులు హనుమంత్ నాయక్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులకు బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్), ఎన్నికల వ్యయంపై నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన పాల్గొనీ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సాధారణ ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ, అభ్యర్థులు ఎన్నికల నియమావళి తప్పకుండా పాటించాలని, ఎన్నికలలలో వ్యయ పరిమితి ఒక లక్ష రూపాయలుగా నిర్ణయించబడిందని, అభ్యర్థులు తమ ఖర్చుల వివరాలను నిర్ణీత ఫారమ్ 1, 2, 3, 4లలో పొందుపరచాలని సూచించారు. అభ్యర్థులు తాము చేసిన ఖర్చుల వివరాలను ఈ నెల 6వ, 9వ తేదీలలో మున్సిపల్ కార్యాలయంలో ఆడిటర్లకు చూపించి, తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలా దేవి, రాజేశ్వర్, వ్యయ పరిశీలకులు విజయ, నోడల్ అధికారులు మనోహర్, సునీత, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, ఇతర ఎన్నికల అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలోని 8మండలాల సీఎం కప్ క్రీడా పోటీలు





సీఎం కప్ పోటీల్లో విద్యార్థులు

నిర్మల్ జిల్లా ఫిబ్రవరి4 అమృత్ తెలంగాణ సీఎం కప్ స్థాయి క్రీడా పోటీలు నిర్మల్ రూరల్ మండలంలోని ఎల్లపల్లి గ్రామంలో ఉన్న వాసవి వరల్డ్ స్కూల్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో 8 మండలాలకు చెందిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, పోటీ తత్వం పెంపొందుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లపల్లి సర్పంచ్ భీమ్రావు, మార్కెట్ కమిటీ చైర్మన్, డీఈవో భోజన్న, డీవైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, రూరల్ ఎమ్మార్వో ప్రభాకర్, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌ను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే పాయల్ శంకర్



పచారంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రజలకు ఓటు వేయాలని తెలియజేస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని దుర్గానగర్ నుండి ప్రారంభించినట్లు ఆదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా దుర్గానగర్‌లోని దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆదిలాబాద్ ప్రజలంతా సుఖశాంతులతో, అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని దేవిని ప్రార్థించినట్లు చెప్పారు. ఆదిలాబాద్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే పూర్తి బాధ్యత తనదేనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇప్పటికే అభివృద్ధి దిశగా కీలక అడుగులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇటీవల ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్ట్ మంజూరు కాగా, దానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌కూ ఆమోదం లభించిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సుమారు ?690 కోట్ల ప్రత్యేక నిధులు తీసుకువచ్చి పట్టణ అభివృద్ధికి వినియోగిస్తున్నామని తెలిపారు. అలాగే అమృత్ పథకం కింద ?320 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు.

పేద ప్రజలకు ఇళ్ల కలను సాకారం చేయడం తన బాధ్యత అని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందించేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇంకా మురుగు కాలువలు, సీసీ రోడ్లు, తాగునీటి సౌకర్యాలు లేని ప్రాంతాలు ఉన్నాయని, ముఖ్యంగా మున్సిపాలిటీలో విలీనం అయిన పాత గ్రామపంచాయతీలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

పట్టణంలో ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జంతు వధశాలను ఆదిలాబాద్ పట్టణానికి 15 కిలోమీటర్ల దూరానికి తరలించినట్లు తెలిపారు. కొన్ని రాజకీయ పార్టీలు మళ్లీ వధశాలను పట్టణంలోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.

రైల్వే అండర్ బ్రిడ్జి, రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉండగా, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ?104.50 కోట్ల నిధులు తీసుకువచ్చి కలెక్టర్ ఖాతాలో జమ చేయించినట్లు తెలిపారు. మజ్లిస్ (MIM) పార్టీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి బీజేపీని ఓడించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. అయితే అభివృద్ధి, ప్రజా సంక్షేమం బీజేపీతోనే సాధ్యమని అన్నారు.

హిందువుల హక్కుల పరిరక్షణకు, ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని తెలిపారు. పట్టణ భవిష్యత్తు బాగుండాలంటే ప్రజలు బీజేపీకి ఓటు వేయాలని కోరారు. గతంలో ప్రజల ఆశీర్వాదాలతో ఎమ్మెల్యే, ఎంపీ స్థానాల్లో బీజేపీ విజయం సాధించిందని గుర్తు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా బీజేపీకి అవకాశం ఇస్తే, ఆదిలాబాద్‌ను అభివృద్ధిలో ముందువరుసలో నిలిపేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు.

# మున్సిపాలిటీలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా కంది శ్రీనివాస రెడ్డి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రచారం.



ఎన్నికల ప్రచారం గా సందర్భంగా చేయి చేయి కలిపి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ నాయకులు దృశ్యం



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి వెంకటేష్ పక్కన బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. బుధవారం డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, నాయకులు మాజీ డీసీసీ మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, తో కలిసి మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఓసావర్ వెంకటేష్ తరుపున పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేపట్టారు. వార్డులలో అన్ని మౌలిక సదుపాయాలు కావాలన్నా, పట్టణం అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు..

# ధర్మం కోసం పోరాడిన వ్యక్తి చింతపండు మహేష్

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించండి : ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



చింతపండు మహేష్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి బిజెపి ఎమ్మెల్యే రామారావు పటేల్ పిలుపు

నిర్మల్ జిల్లా బైంసా ఫిబ్రవరి 4 అమృత్ తెలంగాణ హిందూ ధర్మం కోసం పోరాడి జైలుకెళ్లిన వ్యక్తి చింతపండు మహేష్ అని 6 వార్డుబిజెపి కౌన్సిలర్ అభ్యర్థి చింతపండు రజితను గెలిపించాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా 6 వ వార్డులో కార్నర్ మీటింగ్ నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. భార్య గర్భవతిగా ఉన్నప్పుడు ధర్మం కోసం జైలుకెళ్ళిన వ్యక్తి మహేష్ అని ప్రస్తుతం ఆయన గెలిపించి, హిందుత్వ బలం చాటాలని కోరారు. అందరితో కలిసి ఉండే చింతపండు మహేష్ ను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎంఐఎం బిఆర్ఎస్,కాంగ్రెస్, మూడు పార్టీలు ఒకటేనని ఈ ఎన్నికల్లో వారిని తరిమి కొట్టి బైంసా మున్సిపాలిటీ బిజెపి కైవసం చేసుకుంటుదన్నారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

## ఆదిలాబాద్‌లో ప్రత్యేక ఫెసిలిటేషన్ కేంద్రం

## ఈనెల 6--8 తేదీల్లో అవకాశం

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజార్షి షా





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న అధికారులు, ఉద్యోగుల సౌకర్యార్థం పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజార్షి షా బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. పోలింగ్ రోజున డ్యూటీ కారణంగా ఓటు వేయలేని సిబ్బంది ముందస్తుగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు పనిచేస్తుందని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది ఈ అవకాశాన్ని వినియోగించుకొని పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయదలిచిన ఉద్యోగులు తమ వెంట ఎన్నికల డ్యూటీ ఆర్డర్, ఓటరు గుర్తింపు కార్డు (జూ×జ), ఫారం–12

తీసుకురావాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి సందేహాల నివృత్తి కోసం నోడల్ అధికారి ఎ. ఫణీందర్ రావు ఫోన్: 8106517561 ను సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్






అమృత్ తెలంగాణ మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 4, 2026: 2వ సాధారణ మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు నిర్వహించిన శిక్షణకార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిశాక తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మినహాయింపు కోరినట్లయితే ఆమోదించడం జరుగుతుందని, మిగతా వారికి అత్యవసర ఆరోగ్య పరిస్థితులు, ఇతర ఇబ్బందులు తలెత్తితే తప్ప పోలింగ్ విధులలో మినహాయింపు ఉండదని తెలిపారు. 11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ అన్వేష్, మాస్టర్ ట్రైనర్ హరిప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.,

# మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో అధికారులు నిర్వహిస్తున్న తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడింది.



అమృత్ తెలంగాణ: ఆదిలాబాద్ ప్రతినిధి మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో అధికారులు నిర్వహిస్తున్న తనిఖీల్లో భారీగా నగదు పట్టుబడింది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రం శివారులోని రాంపూర్ చెక్‌పోస్ట్ వద్ద బుధవారం మధ్యాహ్నం పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో రూ. 28 లక్షల నగదు బయటపడింది మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పొరుగు రాష్ట్రాల నుండి నగదు, మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు సరిహద్దుల వద్ద నిఘాను కట్టుదిట్టం చేశారు. ఈ క్రమంలో మహారాష్ట్ర నుండి వస్తున్న ఓ ఆర్టీసీ బస్సును రాంపూర్ చెక్‌పోస్ట్ వద్ద అధికారులు సోదా చేశారు. బస్సులో ప్రయాణిస్తున్న సుభాష్ కేశవ్ అనే వ్యక్తి బ్యాగును తనిఖీ చేయగా, అందులో రూ. 28 లక్షల నగదు లభ్యమైంది సదరు నగదుకు సంబంధించి సుభాష్ కేశవ్ వద్ద ఎలాంటి సరైన పత్రాలు లేకపోవడంతో, ఎన్నికల నియమావళి ప్రకారం ఆ మొత్తాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న చెక్‌పోస్టుల వద్ద రెవెన్యూ, పోలీస్ సిబ్బంది 24 గంటల పాటు షిఫ్టుల వారీగా నిరంతర నిఘా కొనసాగిస్తున్నారని అధికారులు తెలిపారు. రూ. 50 వేల కంటే ఎక్కువ నగదును సరైన పత్రాలు లేకుండా తరలిస్తే సీజ్ చేస్తామని, ప్రజలు ప్రయాణాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ తనిఖీ లో డి ఎస్పీ జీవన్ రెడ్డి, రెవెన్యూ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# బాల్యాన్ని కాపాడుదాం -- ఆపరేషన్ స్మైల్-- XII లో భాగంగా 66 మంది పిల్లలను రెస్క్యూ చేసి తల్లితండ్రులకు అప్పజెప్పిన నిర్మల్ పోలీస్

## జిల్లా వ్యాప్తంగా నెల రోజుల వ్యవధిలో 54 కేసుల నమోదు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్








అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి రాష్ట్రవ్యాప్తంగా జనవరి 1వ తేదీన ప్రారంభమైన ఆపరేషన్ స్మైల్ -- XII, నెల రోజుల వ్యవధిలో నిర్మల్ జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో దిగ్విజయంగా కొనసాగిందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. దీనికి నోడల్ ఆఫీసర్ గా అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఆపరేషన్ స్మైల్ బృందం విస్తృత గాలింపు చర్యల్లో భాగంగా,జిల్లాలో ముఖ్యంగా హోటల్ల యందు,పశువులు కాసే వద్ద, వెల్డింగ్ షాప్ ల వద్ద,నిర్మాణ పనుల నందు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించారు. జిల్లాలోని బాలబాలికలు పాఠశాలకు బదులు పనిలోకి వెళ్తున్న వారిని గుర్తించి ఆపరేషన్ స్మైల్ -- XII బృందం వారిని రెస్క్యూ చేసి మళ్ళీ బడికి వెళ్ళేలా ప్రోత్సహించడం జరిగింది. పెంబి గ్రామంలో గొర్రెల కాపరిగా పనిచేస్తున్న 12 ఏళ్ల బాలుడిని గుర్తించిన స్మైల్ బృందం, తల్లిదండ్రులతో కౌన్సిలింగ్ నిర్వహించి తిరిగి పాఠశాలలో చేర్పించారు. అతనికి స్కూల్ యూనిఫాం, పుస్తకాలు అందజేయడంతో పాటు హాస్టల్ వసతి కల్పించేలా ఏర్పాట్లు చేశారు. భైంసా పట్టణంలో రాయల్ పౌల్ట్రీ అండ్ చికెన్ షాప్ లో బుచర్‌గా పనిచేస్తున్న 11 ఏళ్ల బాలుడను రక్షించి, యజమాని పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. మహారాష్ట్రకు చెందిన 13 ఏళ్ల బాలిక 4వ తరగతి మధ్యలోనే చదువు మానేసి లోకేశ్వరం మండలం రాయపూర్ (కే) సమీపంలోని ఇటుక బట్టీలో 200 ? రోజువారి కూలీగా పనిచేస్తుండగా ఆమెను గుర్తించి, యజమాని పై కేసు నమోదు చేసి తిరిగి స్కూల్‌లో చేర్పించారు. నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలానికి చెందిన 13 ఏళ్ల బాలుడు 5000 వేతనంతో బాసరలోని గోదావరి ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద గొర్రెల కాపరిగా పనిచేస్తుండగా, స్మైల్ బృందం రెస్క్యూ చేసి యజమాని పై కేసు నమోదు చేసి తల్లిదండ్రులకు అప్పగించారు. 15 ఏళ్ల బాలుడు శ్రీ భవాని బ్యాంగిల్స్ అండ్ జనరల్ స్టోర్‌లో షాప్ కీపర్‌గా పనిచేస్తుండగా, తండ్రి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి యజమాని పై కేసు నమోదు చేసి తిరిగి బడికి వెళ్లేలా చేశారు. అదేవిధంగా సోఫీనగర్‌కు చెందిన16 ఏళ్ల బాలుడు 9వ తరగతి మధ్యలోనే చదువు మానేసి ఇంటి నిర్మాణ పనుల్లో పనిచేస్తుండగా, స్మైల్ బృందం గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించారు. బీరవెల్లి గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలుడు తల్లిదండ్రుల బలవంతంతో చదువు మానేసి ఇటుక బట్టీలో పనిచేస్తుండగా, స్మైల్ బృందం గుర్తించి యజమాని పై కేసు నమోదు చేసి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించి తిరిగి స్కూల్‌లో చేర్పించారు. వడ్డేపల్లి గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలుడు గొర్రెలు కాస్తూ చదువు మానేయగా, అతడిని ఆపరేషన్ స్మైల్ బృందం పొంకల్ ప్రభుత్వ పాఠశాలలో తిరిగి చేర్పించారు. నిర్మల్ పట్టణంలోని సనా బట్టల షాపులో పనిచేస్తున్న 16 ఏళ్ల బాలికను రక్షించి, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి యజమాని పై కేసు నమోదు చేసి తిరిగి పాఠశాలకు పంపించారు కుబీర్‌కు చెందిన 15 ఏళ్ల బాలుడు కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా గ్యారేజీలో మెకానిక్‌గా పనిచేస్తుండగా, స్మైల్ బృందం గుర్తించి యజమాని పై కేసు నమోదు చేసి తిరిగి స్కూల్‌లో చేర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ...

బాల కార్మిక వ్యవస్థ నేరమని, పిల్లలను పనుల్లో పెట్టే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లల చదువు భవిష్యత్తే సమాజ బాధ్యత అని తెలిపారు. బాల కార్మికులు కనిపిస్తే వెంటనే 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు నెల రోజుల వ్యవధిలో ఆపరేషన్ స్మైల్ --XII బృందం మొత్తం 66 మంది పిల్లల జీవితాలల్లో మార్పును తీసుకొని రావడం జరిగింది. జిల్లాలోని రెండు డివిజన్ లలో కలిపి మొత్తం 66 మంది బాలబాలికలను గుర్తించినట్లు తెలిపారు. అందులో 54 మంది పై కేసు నమోదు చేయగా మిగతా వారికి జరిమానా విధించారు. నిర్మల్ డివిజన్ లో 34 మరియు భైంసా సబ్ డివిజన్ లో 32 మంది బాలబాలికలను రెస్క్యూ చేసి తల్లి తండ్రులకు అప్పజెప్పి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇందులో 61 మంది బాలురు కాగా ఐదుగురు బాలికలు ఉన్నారు. ఈ ఆపరేషన్ స్మైల్-- XII లో, పోలీస్ శాఖ విద్యాశాఖ రెవెన్యూ శాఖ కార్మిక శాఖ బాలల రక్షణ విభాగమ అధికారులు భాగమయ్యారని పేర్కొన్నారు. ఈ అధికారుల అందరి సమన్వయంతో జిల్లాలో ఉన్న కార్మికుల గుర్తించి వాళ్ళని బడిలో చేర్పించేందుకు అందరు కృషి చేశారని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ ప్రోత్సహిస్తున్న వారిపై కేసు నమోదు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. మళ్ళీ ఎవరైన యజమానులు పిల్లలను పనిలో పెట్టుకుంటే డయల్ 100 లేదా 1098 నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్ స్మైల్ కి నోడల్ ఆఫీసర్ గా నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, డిసిపిఓ మురళి, ఎస్ఐ లు నరేష్, దయాళ్ సింగ్, హనుమాండ్లు, హెడ్ కానిస్టేబుళ్లు పాండు నాయక్, రమేష్, కానిస్టేబుళ్లు రాకేష్, గగన్, చంద్ర శేఖర్, రజిత, లక్ష్మీ, హెల్త్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారు, లేబర్ డిపార్ట్మెంట్, చీ+గా సభ్యులు, రెండు డివిజన్ లకు చెందిన ఆపరేషన్ స్మైల్ టీం లు పాల్గొన్నారు.

# నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్‌లో త్వరలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు: జిల్లా కలెక్టర్ రాజర్షిషా



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, యువత, మహిళలకు ఆధునిక విద్యా ఫలాలను అందించడమే లక్ష్యంగా నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్‌లో త్వరలో గ్రంథాలయం, డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో 'భారత్ దేఖో' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రంథాలయ శాఖకు ల్యాప్‌టాప్‌లు, విజ్ఞానదాయకమైన పుస్తకాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో గ్రంథాలయాల ఏర్పాటు ద్వారా విద్యా అవకాశాలు మెరుగుపడతాయని ఆకాంక్షించారు. ముఖ్యంగా డిజిటల్ లైబ్రరీల ద్వారా యువత సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చని, ఇది నార్నూర్ ఆస్పిరేషనల్ బ్లాక్ యొక్క సామాజిక–ఆర్థిక వృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందన్నారు. 'భారత్ దేఖో' సంస్థ సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన వనరులను సమకూర్చడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శ్రీనివాస్, సతీష్, నీతి ఆయోగ్ ప్రోగ్రాం అధికారి రాహుల్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రొమిలా, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఎన్నికల ప్రచారం భాగంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి తో సెల్ఫీ దిగుతున్న యువకుల దృశ్యం



ప్రచారంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి తో కౌన్సిలర్ అభ్యర్థి స్వాతి మంగేష్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 42 వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వాతి మంగేష్ కి మద్దతుగా గడప గడప కు కాంగ్రెస్ పార్టీ ప్రచారం లో పాల్గొని చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఓటర్లను చెప్పడం జరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయడం జరుగుతోందన్నారు. అధికార పార్టీకి ఓటేయండి అభివృద్ధికి తోడ్పాటు అందించండి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక తో మీడియాతో ఆయన తెలిపారు

# నిర్మాణ పనులను వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అమృత్ తెలంగాణ మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 4, 2026: ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు చేపట్టిన చర్యలలో భాగంగా బెల్లంపల్లి పట్టణంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం బెల్లంపల్లి పట్టణంలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా 25 ఎకరాలహౌసువిశాల విస్తీర్ణంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపట్టిందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్ నియోజకవర్గాల పరిధిలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించి వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిపాలనను గాలికొదిలేసి రాష్ట్రాన్ని నాశనం చేస్తూ...



తిమ్మాజిపేటఅమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనను గాలికొదిలేసి రాష్ట్రాన్ని నాశనం చేస్తుందని నాగర్కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆరోపించారు. నాగర్కర్నూల్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ లోని02, 13, 12 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం చేశారు. సందర్భంగా ఆయా వార్డులలోని కాలనీలలో పర్యటిస్తూ కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గతంలో జరిగిన అభివృద్ధి ఏమిటి, ఈ రెండేళ్లలో జరిగిన అభివృద్ధి ఏమిటి అని ఆలోచించి ఓటు వేయాలి అని కోరారు. గత ప్రభుత్వంలో నాగర్ కర్నూల్ పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వాటిని ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు చేస్తున్న మోసాలను బాకీ కార్డు ద్వారా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల పార్టీ అభ్యర్థులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మల్ పోలీసింగ్ లో నారిశక్తి-- డయల్ 100 కి సత్వర ప్రతి స్పందన

## సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాల గురించి పాఠశాలల్లో అవగాహన

## ఈ వారం కూడా మరింత ప్రభావవంతంగా కొనసాగిన నారిశక్తి కార్యక్రమం






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల నాయకత్వంలో ప్రతీ బుధవారం నారిశక్తి కార్యక్రమంలో భాగంగా ఈరోజు కూడా "నారిశక్తి" మరింత ప్రభావవంతంగా కొనసాగింది. ఇందులో భాగంగా మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించారు.ముధోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో డయల్--100 కు వచ్చిన ఒక ఫిర్యాదు మేరకు, ఫిర్యాదుదారు తన భర్త మద్యం మత్తులో ఉండి ఆమెకు ఇబ్బందులు కలిగిస్తూ గొడవ చేస్తున్నాడని తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే నారిశక్తి బృందం సంఘటనా స్థలానికి చేరుకొని, ఇద్దరికీ కౌన్సెలింగ్ నిర్వహించి సమస్యను శాంతియుతంగా పరిష్కరించడం జరిగింది. వీటితో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి, గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు.మరియు ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు. విలేజ్ పోలీసింగ్ లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ కల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణా పై ప్రజలకు చైతన్యం కల్పించారు. అనంతరం నారిశక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ "నారి శక్తి" కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అమృత్ తెలంగాణ మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 4, 2026: విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అదనపు గదుల నిర్మాణం, భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. 10వ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను పరీక్షలకుసన్నద్ధం చేయాలని, 100 శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యా బోధన చేయాలని, సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అంతకుముందు మండలంలో టి జి ఐ ఐ సి సంబంధిత భూమిని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో చేరిన ఎంఐఎం 17వ వార్డు మాజీ కౌన్సిలర్ హసీనా బేగం

### బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

### గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పక్కన మాజీ కౌన్సిలర్ రాజేందర్ దృశ్యం

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ మునిసిపాలిటీకి చెందిన ఎంఐఎం మాజీ కౌన్సిలర్ హసీనా బేగం, మొహమ్మద్ ఉస్మాన్ ఈరోజు ఎంఐఎం పార్టీని వీడి బీఆర్ఎస్ లో చేరారు. వారికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఐఎం సీనియర్ నాయకులు మొహమ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఎంఐఎం బలోపేతానికి కష్టపడ్డా పార్టీ మోసం చేసిందని, నెనున్నాని ధైర్యం చెప్పి దగ్గరకు చేర్చిన బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కష్టపడతానని అన్నారు. ఈ సందర్భంగా లిఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. నిర్మల్ మునిసిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేసే దిశగా అడుగులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు రాము, సీనియర్ మాజీ కౌన్సిలర్ రాజేందర్, బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, నిర్మల్ మైనార్టీ నాయకులు నయీం తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు కుటుంబానికి రూ.లక్ష చెక్కు అందజేత


అచ్చంపేట :అమృత్ తెలంగాణ: లింగాల మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు రఘుపతి రాథోడ్ గత ఏడాది మృతి చెందాడు. తెలంగాణ మీడియా అకాడమీ నుంచి జర్నలిస్టు కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును జర్నలిస్టు భార్య అలివేలకు బుధవారం మీడియా అకాడమీ కార్యాలయం హైదరాబాదులో అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూ జే హెచ్ -143 రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందు నాయక్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టు అమరుల కుటుంబాలకు తెలంగాణ మీడియా అకాడమీ అండగా నిలుస్తూ.. వందలాది కుటుంబాలకు భరోసా కల్పిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ప్రతి నెల రూ. 3000/- పెన్షన్ మంజూరు చేశారు. ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు.

# కవ్వించి రెచ్చగొడుతున్న ఖిలాడీ గాళ్



మాస్ మహారాజా రవితేజ సరసన ఖిలాడీ చిత్రంలో నటించింది మీనాక్షి చౌదరి. తనదైన అందం నటనతో యువతరాన్ని మురిపించిన ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లోను అంతే స్పీడ్ గా ఉంది. నిరంతరం ఈ అందాల భామ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా మరో హాట్ ఫోటోషూట్ మీనాక్షి సోషల్ మీడియాల్లో ప్రత్యక్షమైంది. మీనాక్షి ఈ ఫోటోగ్రాఫ్స్ లో టూ హాట్ గా కనిపిస్తోందంటూ బోయ్స్ కామెంట్లు చేస్తున్నారు. ఆమె అందానికి చలి జ్వరం ఖాయం! అంటూ ఫిదా అయిపోతున్నారు. మీనాక్షి తదుపరి హిట్ లో నటిస్తోంది. అలాగే కొలై అనే సినిమాలోను కథానాయికగా కనిపించనుంది. ఈ రెండు సినిమాల్లోను గ్లామర్ ఆవిష్కరణతో పాటు నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటిస్తోందని సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుస చిత్రాలకు సంతకాలు చేస్తోంది. ఇరుగు పొరుగు భాషల్లోను లక్ చెక్ చేసుకుంటోంది. ఇక స్కిన్ షోకి ఏమాత్రం అభ్యంతరం చెప్పని మీనాక్షి ఫోటోషూట్లలోను అస్సలు తగ్గడం లేదు. పెద్ద తెరపై పెదవి ముద్దులకు అభ్యంతరం చెప్పనని స్టేట్ మెంట్ ఇచ్చిన ఈ భామకు అవకాశాలిచ్చేందుకు మన దర్శకహీరోలకు ఆసక్తి పెరిగింది. డార్లింగ్ ప్రభాస్ సరసన సలార్ లో నటించే అవకాశం ఉందని కథనాలొచ్చినా ఎందుకనో ఆ ఛాన్స్ మిస్సయ్యింది. కానీ భవిష్యత్ లో అగ్ర నాయికగా ఎదిగేందుకు అవసరమైన అన్ని క్వాలిటీస్ ఈ అమ్మడిలో దండీగా ఉన్నాయని ట్రేడ్ విశ్లేషిస్తోంది. మోడల్ కం నటి మీనాక్షి అందాల పోటీ టైటిల్ హోల్డర్. ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలో హర్యానా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె మిస్ గ్రాండ్ ఇండియాగా కిరీటాన్ని పొందింది. చౌదరి మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. 1వ రన్నరప్ గా కిరీటాన్ని పొందింది. 2021లో తెలుగు చిత్రం ఇచ్చట వాహనములు నిలుపరాదు తో తెరంగేట్రం చేసింది. మొదటి సినిమాతోనే ఆకట్టుకున్న ఈ బ్యూటీకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. అయితే సెలక్టివ్ గా కెరీర్ ని ముందుకు నడిపిస్తోంది.

# చిరు-ఓదెల ప్రాజెక్ట్.. నాని కామెంట్స్ విన్నారా?



దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఇంకా సెట్స్ పైకి వెళ్లని ఆ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అనౌన్స్మెంట్ తోనే చిరు- ఓదెల- నాని ప్రాజెక్ట్ పై ఫ్యాన్స్, ఆడియన్స్ వేరే లెవెల్ లో అంతా హోప్స్ పెట్టుకున్నారనే చెప్పాలి. అయితే ఆ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అంతా వెయిట్ చేస్తున్నారు. సినిమా ఎలా ఉండనుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూవీ అప్డేట్స్ రావడం లేటు.. సోషల్ మీడియాలో అంతా వైరల్ చేస్తున్నారు. తాజాగా నాని.. తన అప్ కమింగ్ మూవీ హిట్-3 ప్రమోషన్స్ లో ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. విజయ్ దేవరకొండ ప్యారడైజ్ మూవీ తర్వాత చిరంజీవి ప్రాజెక్టు పనులు స్టార్ట్ అవుతాయని నాని తెలిపారు. ప్యారడైజ్ మూవీ షూటింగ్ మరికొద్ది రోజుల్లో మొదలవుతుందని చెప్పారు. మెగాస్టార్ సినిమాను 2027లో విడుదల చేస్తామని వెల్లడించారు. సినిమాకు సంబంధించిన అన్ని అప్డేట్స్ మరికొద్ది రోజుల్లో ఇస్తామని నేచురల్ స్టార్ పేర్కొన్నారు. సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యాక.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, టైటిల్ వంటి మరిన్ని అప్డేట్స్ ను తప్పకుండా ఇస్తామని అన్నారు. అదే సమయంలో తాను చిన్నప్పటి నుంచి సత్యం థియేటర్ వద్ద చిరంజీవి సినిమా పోస్టర్స్ పెరిగానని చెప్పారు. ఆయనంటే తనకు మాటల్లో చెప్పలేని అభిమానముందని వెల్లడించారు. అదే సమయంలో ఇప్పుడు మెగాస్టార్ సినిమాకు నిర్మాతకు వ్యవహరిస్తుంటే.. ఒక బయోపిక్ తీస్తున్న ఫీలింగ్ కలుగుతుందని నాని అన్నారు. ఎప్పుడూ ఆ మూవీ కోసమే ఆలోచిస్తున్నానంటూ చెప్పారు. ఫ్యాన్ బాయ్ మూమెంట్ కోసం ఈగర్లీ వెయిటింగ్ అని తెలిపారు. దీంతో నాని కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. అయితే చిరంజీవి-శ్రీకాంత్ మూవీ స్టార్ట్ కావడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. వచ్చే ఏడాది షూటింగ్ మొదలు కావచ్చు. కానీ నాని మాత్రం ఆ ప్రాజెక్ట్ పై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు క్లియర్ గా తెలుస్తోంది. ఎంతైనా ఫ్యాన్ కదా అందుకేనేమో. మరి ఆ సినిమా ఎప్పుడు మొదలవుతుందో.. ఎప్పుడు వస్తుందో.. ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# అనుపమని పట్టించుకోరేంటి..? అదేంటి ఎందుకలా అంటే..



కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు. కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది. తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# దిశ స్టైలిష్ లుక్ ఎలివేషన్ సో హాట్!



దిశా పటానీ టెంప్టింగ్ ఫోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. యువతలో నిత్యం అమ్మడి హాట్ ఫోజులు హాట్ టాపిక్. డిజైనర్ సహా ఆల్ట్రా మోడ్రన్ బ్యూటీగానూ అమ్మడు అగ్గి రాజేస్తుంది. ఇటీవలే మిర్రర్ సెల్ఫీలో బ్యూటీ ఓ రేంజ్ లో సెగలు పుట్టించింది. తాజాగా అమ్మడి న్యూ లుక్ ఒకటి నెట్టంట కుర్రాళ్లలో గుబులు రేపుతుంది. స్టైలిష్ బ్రాండెడ్ జీన్స్ పై బ్లాక్ కలర్ స్కిన్ టైట్ వేర్ లో అగ్గిరాస్తుంది. చినుగుల జీన్స్ చుట్టూ గోల్డ్ కలర్ చైన్ న్యూవేర్ ని మరింత ఫోకస్డ్ గా ఎలివేట్ చేస్తోంది. అమ్మడి స్కిన్ టోన్ ని టాప్ మరింత ఆకర్షణీయంగా మలిచింది. అమ్మడి క్లీవేజ్ అందాలు.. ఆ నడుం ఒంపు సొంపులు కుర్రాళ్లకి కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు చేతులు పైకెత్తి..ఆ నడుముని కాస్త 45 డిగ్రీలు బెండు చేసిన ఫోజు వావ్ అనిపించలే. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. దిశ అభిమానులు ఆ అందాన్నితనవి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు. ఇక కామెంట్ల వర్షానికైతే కొదవలేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే 'లోఫర్' తర్వాత బాలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకుని దూసుకుపోతుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com